వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 12 డిసెంబర్ 2022

హత్య కేసులో నిందితురాలు అరెస్టు

రాజుపాళెం,డిశంబరు11,ప్రభాతవార్త

మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామంలో 9వతేదిన చిన్నదస్తగిరి అనే యువకుడిని హత్య చేసిన నిందుతురాలు పర్లపాడు నరసమ్మను ఆదివారం సి.ఐ మధుసూధన్‌గౌడ అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. ఈసందర్భంగా విలేఖర్ల సమావేశంలో సి.ఐ మాట్లాడుతూ విచారణలో నిందుతురాలు తెలిపిన వివరాలను ఈవిధంగా తెలిపారు. మృతుడు చిన్న దస్తగిరికి నిందుతురాలు నరసమ్మకు గత కొంతకాలంగా శారీరక సంబంధం ఉన్నట్లు దస్తగిరి తల్లి కుమారు నికి వివాహ సంబందాలు చూస్తుండటంతో నచ్చని నిందుతురాలు మృతుడు దస్తగిరితో గొడవపడి మాటామాటాపెరిగి కత్తితో పొడొచినట్లు అంగీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో యస్.ఐ రాజగోపాల్ పోలీసుసిబంది పాల్గొన్నారు.

మొరవ పోతున్న వ్యాసరాయ చెరువును పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

పెద్దతిప్ప సముద్రం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

తుఫాన్ కారణంగా గత రెండు రోజులు కురిసిన వర్షానికి తంబళ్లపల్లి నియో జకవర్గంలోని పిటిఎం మండలానికి చెందిన కందుకూరు గ్రామపంచాయతీ లో గల వ్యాసరాయని చెరువు నీరుతో మొరవ పోతుం డడంతో ఆ ప్రాంతవాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసేందుకు ఆదివారం ప్రభుత్వ అధికారులు. ప్రజా ప్రతినిధులు కలిసి నీటితో నిండిన చెరువును సందర్శించి వివిధ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామ ప్రజలతో వారు మాట్లాడుతూ చెరువు తోపాటు పలు వాగులు వంకలు నీటితో ఉత్పతంగా ప్రవహిస్తున్నా యని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. తుఫాన్ తకిడి తో కురుస్తున్న ఏడతెరిపి లేని వర్షాలకు వాగలు వం కలు కుంటలు చెరువులలోకి భారీగా వరద నీరు చేరిందని తమ పిల్లలు అలాంటి ప్రదేశాలకు వెళ్లకుండా తల్లితండ్రులు జాగ్రత్తలు వహించాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్. జడ్పిటిసి ఉంగరాల శివన్న. ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. ఎంపీటీసీ కేశవ వెలుగు ఎపిఎం సాంబశివలు పాల్గొన్నారు.

ప్రాథమిక అంచనా మేరకు...
మాండూస్ నష్టం రూ.3.45కోట్లు : ఆర్‌డిఓ

రాజంపేట అర్బన్, డిసెంబరు 11 ప్రభాతవార్త

మాండూస్ తుఫాను ప్రభావం తాకిడికి పంట నష్టంపై క్షేత్ర స్థాయి పరిశీలనకు అధికారులు రంగంలోకి దిగారు. ప్రభుత్వ ఆదే శా లతో కలెక్టర్ జిల్లా స్థాయిలో పంటనష్టం పరిశీలనకు స్వయంగా పర్యవేక్షించాలని వ్యవసాయ, ఉద్యాన వనశాఖ అధికారులను, ఆర్‌డిఓలను అన్నమయ్య, కడప జిల్లాల కలెకర్లు గిరీషా, విజయ రామరాజు ఆదేశించారు. రాజంపేట ఆర్‌డిఓ బి.కోదండ రామిరెడ్డి క్షేత్రస్థాయిలో అందిన సమాచారం మేరకు రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో 3.45 కోట్ల నష్టం వాటిల్లినట్లు కలెక్టర్‌కు నివేదిక పం పారు. 440 ఎకరాల్లో అరటి, బొప్పాయ పంటలు దెబ్బతిన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. కడప డివిజన్ పరిధిలో మోడమీదపల్లె గ్రామాల్లో ఆర్‌డిఓ ధర్మచంద్రారెడ్డి స్వయంగా దెబ్బతిన్న పంట లను పరిశీలించారు. రాజంపేట, పుల్లంపేట మండలాల్లో ఉద్యాన వనశాఖ అధికారి జి.సురేష్‌బాబు పరిశీలించారు. హస్తవరం, పెద్ద కారంపల్లె, పోలి, మిట్టమీదపల్లె, ఆకేపాడు, కూచివారిపల్లె, వరదయ్య గారిపల్లె, మందపల్లె, పులపత్తూరు రైతుభరోసా కేంద్రాల పరిధిలో 78 హెక్టార్లలో, పుల్లంపేట మండల పరిధిలో 34 హెక్టార్లలో అరటి పంటకు నష్టం జరిగినట్లు వివరించారు. పంట నష్టపోయిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లో సమాచారం ఇవ్వా లని కోరారు. పోలిలో రైతులు మార్కెట్ కమిటి ఛైర్మన్ వెంకట సుబ్బారెడ్డికి పంటనష్టం గురించి వివరించారు. ఒక్కసారి అరటి చెట్లు నేలవాలితే దిగుబడి రాదని, పడిపోయిన అరటి గెలలకు గట్టుబాటు ధర లభించదని ఆయనకు రైతులు వివరించారు. నేటినుంచి క్షేత్రస్థాయిలో విఆర్‌ఒలు, వ్యవసాయశాఖ ఉద్యాన వనశాఖ అధికారులు పంటనష్టంపై సమగ్ర సర్వేలను నిర్వహించనున్నట్లు సమాచారం.

మాండూస్ తుఫానుతో
దెబ్బతిన్న పంటపొలాలు

మదనపల్లె, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

మాండూస్ తుఫాన్ ప్రభావంతో డివిజన్ పరిధి లో ఓ మోస్తారుగా పంటపొలాలు దెబ్బతిన్నాయి. చేతి కొచ్చిన వరిపంట తుఫాన్ తాకిడికి పొలంలోనే నేల కొరి గింది. నష్టపోయిన పంటపొలాలను ఆదివారం వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శివశంకర్, ఏఓ నాగేంద్రప్రసాద్‌లు పరిశీలించారు. రూరల్ మండలంలో సుమారు 120ఎకరాల వరకు వరిపంట దెబ్బతిన్నట్లు అంచాన వేశారు. తుఫాన్‌తో ఇంకా ఎక్కడైనా వరి దెబ్బతిని ఉంటే సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో ఫిర్యాదు చేయవచ్చునని అధికారులు రైతు లకు సూచించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేందుకు కూడా ఉన్నతాధికారులకు నివేదికలు ఇస్తామని తెలిపారు. నియోజకవర్గంలో వర్షం వల్ల దెబ్బతిన్న రోడ్లను, చెరువులను మండల పరిషత్ అధికారి తాజ్ మస్రూర్, డిఈ తిమ్మయ్య, ఏఈలు గ్రామ కార్యదర్శులతో కలసి పరిశీలించారు. దెబ్బతిన్న వాటికి వెంటనే మరమ్మతు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మాండూస్ తుఫాన్ పెద్దగా ఎలాంటి నష్టం కలిగించలేదని అధికారులు వెల్లడించారు. పంట పొలాలు అక్కడక్కడా దెబ్బ తిన డం వల్ల రైతులు నష్టాలకు గురయ్యారు. వరి, మొక్కజొన్న పంటతో పాటు టమోటా పంట కూడా దెబ్బతింది. వర్షంతో దెబ్బతిన్న రోడ్లు, కాలువలు, చెరువుల మరమ్మత్తులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

క్రిస్టియన్ల అభివృద్ధికి జగన్ కృషి

రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని క్రైస్తవుల సేవలు మరువరాని వని రైల్వేకోడూరు శాసన సభ్యులు కొరముట్ల శ్రీని వాసులు అన్నారు. ఆదివారం గుండాలపల్లె సమీపంలో ఉన్న నూతన క్రైస్తవ దేవాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు తమపై చూపిస్తున్న అభిమానం మరువరానిదని, ఎల్ల ప్పుడు వారి సేవకు అంకితమై పని చేస్తానని అన్నారు. ప్రతినిత్యం క్రైస్తవులతో ఎంతో చక్కటి అనుభవాలతో దేవుని సువార్తను తమ కుటుంబ సభ్యులు అందుబాటులో ఉంటూ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు పాల్గొంటాని అన్నారు. అదేవిధంగా అర్థరాత్రిలో సైతం క్రైస్తవులు వారి అవసరాలను తమ దృష్టికి తెస్తే అన్నివేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో దేవాలయ నిర్వాహకులు, రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి, సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, గోపి, దొమ్మరాజు సుబ్ర మణ్యం రాజు, వైఎస్ అన్వర్‌బాషా, కరిముల్లా, శ్రీరామ్‌వినోద్‌తో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు సత్వర సాయం అందించండి

జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

జిల్లాలో పంటలు, గొర్రెలు, రోడ్లు తదితర నష్టాలపై నివేదికలు పంపండి

జిల్లా కలెక్టర్‌లతో ఇందనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వ్యవసాయ, ఉద్యానపంట నష్టాల లెక్కింపు పూర్తి స్థాయిలో చేయండి



రాయచోటి.డిసెంబర్ 11 ప్రభాతవార్త

అన్నమయ్య, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మాండూస్ తుఫాన్ ప్రభావంపై ఇందనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ బాధిత ప్రజలకు అవసరమైన సహాయం సత్వరం అందించాలని, సహాయక చర్యలు, పునరుద్ధరణ విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా చూడాలని వీలైనంత త్వరగా ఎన్యుమరేషన్ పూర్తి చేసి నష్టపోయిన వారికి పరిహారం అందించేలా చూడాలన్నారు. దెబ్బతిన్న విద్యుత్ స్థంబాలు మళ్లీ సిద్ధం చేయాలని, ఎక్కడా విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాలు అనంతరం అంటు వ్యాధులుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అన్ని ప్రాంతాలో శానిటేషన్‌పై దృష్టి సారించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ.... తుఫాన్ కారణంగా అన్న మయ్య జిల్లాలో 30 మండలాల్లో 11 మండలాలు ప్రభావితం అయ్యాయని తెలిపారు. రాజంపేట, రైల్వేకోడూరు మండలాలు ఎక్కువగా ప్రభావితమయినట్లు తెలిపారు. జిల్లాలో సాగునీటికి ఎలాంటి నష్టం లేదని, విద్యుత్ శాఖక సంబం ధించి 25 స్థంబాలు, కొని ౨ ఎటిఆర్‌లు, డిటిఆర్‌లు దెబ్బతిన్నాయన్నారు. కోడూరు మండలంలో దాదాపు 100 ఎకరాలల్లో ఉద్యాన పంటలు దెబ్బతిన్నా యని, 6 కచ్చా ఇళ్లు దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో దాదాపు 109 హెక్టార్‌లలో వరి దెబ్బతిన్నాయని, 187 హెక్టార్‌లలో ఉద్యాన పంట దెబ్బతిన్నదన్నారు. కోడూరు మండలంలో 2 పంచాయతీ రాజ్ రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. కోడూరు మండ లంలో 2 రోడ్ల శాశ్వత పునరుద్ధరణకు సుమారు 5కోట్ల నిధులు అవసరమని కలెక్టర్ తెలపగా, ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. రేపటి నుంచి వ్యవసాయ, ఉద్యాన పంట నష్టాల లెక్కింపు పూర్తి స్థాయిలో చేపట్టి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లా ఉద్యానశాఖ అధికారి తదితరులు హాజరయ్యారు.

జగన్ ప్రభుత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి

కడప కార్పొరేషన్, డిసెంబరు 11, ప్రభాతవార్త:

అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని టీడీపీ నాయ కులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డిలు అన్నారు. నిజానికి జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. తెదేపా నాయకులు మాత్రం ప్రభుత్వాన్ని విమర్శిం చడమే పనిగా పెట్టుకున్నారని దుయ్య బట్టారు. ఆదివారం కడప నగరంలోని ఊటుకూరు దగ్గర ఫుడ్ అండ్ ఫన్ డ్రైవ్ ఇన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యవర్తులతో సంబంధం లేకుండా అర్హులకు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేస్తుందని కొనియాడారు. ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా ఏపీలో జనరంగ పాలన సాగుతుందని కీర్తించారు. కార్య క్రమంలో వైకాపా జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు నాగేంద్రారెడ్డి, నాయకులు బాలస్వామిరెడ్డి, కిరణ్, వీరబల్లె నాగబసిరెడ్డి, వీరబల్లె సునీల్‌రెడ్డి, సురేంద్ర నాథ్‌రెడ్డి, బాలకృష్ణ, ఇమాం హుసేన్, ప్రభాకర్ రెడ్డి, శాంతారావు, ఎల్లారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నాణ్యతలేని మల్చింగ్‌తో సారం కోల్పోతున్న భూమి

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 11, ప్రభాతవార్త:

ఆరుగాలం శ్రమించి, చెమటను నీటిలా మార్చి శ్రమిస్తున్న రైతు ఆశించిన మేర భూఫలాలను అందుకోలేకపోతున్నాడు. హరిత విప్లవం రాకముందు రైతు పొలంలో అడుగు పెట్టాలంటే ముందు తన పాదరక్షలు విడిచి భూమాతను ముద్దాడి తరువాతే అడుగు పెట్టేవారు. పాతకాలంలో మట్టికి కూడా ప్రాణం ఉందని నమ్మే రైతులు, పొలాల్లో పాదరక్షలు వేసుకోకుండా తిరిగేవారు. పూజలు చేశాకే పంటలు వేసేవారు. హరిత విప్లవానికి ముందు భూములు ఆరోగ్యకరంగా ఉన్నవి. వ్యవసాయంలో భారతదేశం సాంకేతిక పరంగా ఎదుగుదల సాధించిందని చెప్పాలి. ఎందుకంటే హరిత విప్లవం ముందు దిగుబడి కంటే ప్రస్తుత దిగుబడి పెరగడం, ఆధునిక పద్ధతులు రావడం శుభ సుచకమే. కానీ ప్రభుత్వాలు అధికారులు రైతులలో అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. హరిత విప్లవం తరువాత నూతన సంకరజాతి వంగడాలు రావడం రసాయనిక ఎరువుల వినియోగం పెరగడం, పురుగు మందుల అవసరం ఎక్కువగా కావడం, వీటి వినియోగంపై రైతులకు అవగాహన కల్పించడంలో సదరు వ్యవసాయ శాఖలు కానీ, వాటి అనుబంధ సంస్థలు కానీ విఫలమయ్యాయి. దిగుబడికి కొంత మేర రసాయనిక ఎరువుల వినియోగం అవసరమే అయితే సేంద్రియ ఎరువుల వాడకం పెంచగలిగితే భూమి సారం కోల్పోకుండా ఉంటుంది. అధికంగా వాడే రసాయనిక ఎరువుల వల్ల భూమిలో క్రమక్రమంగా సేంద్రియ కర్బనం తగ్గడం సూక్ష్మ జీవుల స్థాయి క్రమంగా పడిపోతూ వస్తుంది. సేంద్రియ కర్బనం భూమిలో పూర్తిగా తగ్గితే ఆ తరువాత పంటలు పండించుకోవడానికి ఆ భూమి ఏ విధంగానూ ఉపయోగ పడదు. పురుగు మందులు, తెగుళ్ల మందులు వాడకం అంతులేనంతగా అయి పోయింది. ఎక్కువగా రసాయనక పురుగు మందులు వాడడం వలన కీటకాలను పురుగు మందుల నుంచి తట్టుకునేంత వ్యాధి నిరోధక శక్తి రావడం ఆ తరువాత అదే మందులను పిచికారి చేసినా కూడా కీటకాలు నాశనం అవడం జరగదు. ఈ పురుగు మందులను ఎక్కువగా వాడడం వలన కాలుష్యం అధిక మవడం, ఆ విషపు అవశేషాలు పంట దిగుబడి మీద కనిపించడంతో మనుషుల్లో క్యాన్సర్ అధికమవుతోంది. మామూలుగా పురుగు మందులు పిచికారి చేసిన 15 రోజుల వరకు ఆ పంట దిగుబడిని ముఖ్యంగా (కూరగాయలు, పండ్లు) మనం తిన కూడదు. అలా చేస్తే ఆ అవశేషాలు కూడా మనిషి శరీరంలోకి వెళ్లి క్యాన్సర్ రావ డానికి దోహదమవుతున్నాయి. ప్రస్తుతం చాలా కూరగాయ పంటల్లో లేదా పండ్ల తోటల్లో ఎక్కువగా మల్చింగ్ వాడకం అధికమవుతోంది. తక్కువ నాణ్యత గల మల్చింగ్ వాడడం వలన రెండు, మూడు మాసాలకే దాని నాణ్యత దెబ్బతిని భూమిలో కలిసిపోవడం జరుగుతుంది. ఇదిఇలాగే జరిగితే మరో 10 సంవత్స రాలలో ఏ విత్తనం కూడా మొలకెత్తదు భూమి కాలుష్యం కోరల్లో చిక్కుకొని నిస్సారం అవుతుంది. దీనికి ఒక్కటే పరిష్కారం ప్రతి రైతు వారు పండించే పంటపై అవగాహన తెచ్చుకోవడం, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారి ఇంటి అవసర నిమిత్తం వరకైనా నాటు రకాలు సేంద్రియంగా పండించి వినియో గించుకోవాలి. ప్రతిభా వంతులు, విజ్ఞానవంతులు

(మిగతా IIవ పేజీలో)

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి

టెలికాన్ఫరెన్సు ద్వారా అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయరామరాజు

కడప డిసెంబర్ 11, ప్రభాతవార్త

జిల్లాలో మండూస్ తుఫాను ప్రభావం ఉన్న చోట ప్రత్యేక దృష్టి సారించి.. ఎక్కడైనా నష్టం జరిగితే.. అంచనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మండూస్ తుఫాను ప్రభావంతో.. శుక్రవారం నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపత్యంలో జిల్లాలో పరిస్థితిపై.. ఆదివారం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జేసి సాయికాంత్ వర్మ తో పాటు ..ఆర్డీవోలు, సంబందిత శాఖల అధికారులతో.. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎక్కడైనా అత్యవసర సహాయక చర్యలు అవసరమైతే.. అధికారులు తక్షణమే స్పందించాలని, పంట నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తే వెంటనే వివరాలు సేకరించి నష్టం అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారీవర్షాల కారణంగా జిల్లాలో అన్ని నదులు, రిజర్వాయర్లలో నీటి మట్టం పెరగడం, నదుల్లో వరదనీరు పెరిగే అవకా శాలు ఉండడంతో.. అధికారులు మరింత అప్ర మత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి మట్టం సాధారణంగా ఉందని.. అయినా కూడా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయా లన్నారు. జిల్లాలో చెరువులకు గండ్లు పడకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు నిరంతర నిఘా ఉంచాలన్నారు. నదులు, రిజర్వాయర్లు, చెరువుల్లో.. నీటి మట్టం పెరిగే అవకాశం ఉంటే.. ముందు జాగ్రత్తగా.. అవసరమైన సహాయక చర్యలను సిద్ధం చేసుకోవాలన్నారు. రోడ్లు, కాలువలు, కాజ్ వేలు ఎక్కడైనా దెబ్బతిని ఉంటే.. వెంటనే పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. ఈ సందర్భంగా.. జిల్లాలోని నాలుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలో పరిస్థితులపై ఆర్డీవోలతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడా.. వర్షం కారణంగా ప్రమాద పరిస్థి తులు లేవని..అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయినప్పటికీ అధికారులు అప్రమత్తంగా ఉంటూ... జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ అన్నారు. ఒంటిమిట్ట, గోపవరం మండలాల్లో.. జరిగిన రెండు సంఘటనలకు సంబంధించి వివరాలు, సహా యక చర్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ముందస్తుగా.. వైద్య సహాయక శిబిరాలను, అత్యవసర మందులను సిద్ధంగా ఉంచు కోవాలని, అన్ని గ్రామ, పట్టణ ప్రాంతాల్లో.. పారిశుధ్యం లోపించకుండా.. చర్య లు చేపట్టాలన్నారు. తాగు నీరు కలుషితం కాకుండా సంబందిత అధి కారులు చర్యలు చేపట్టాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అధి కారులు ప్రజా రోగ్య భద్రతపై దృష్టి సారించాలన్నారు. పంచాయతీ సెక్రెటరీలు, విఆర్వోలు, గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులు సహాయక చర్యలకు సిద్ధం గా ఉండాలన్నారు. పోలీసు, రెవెన్యూ, ఫైర్, విపత్తుల నిర్వహణ, రెస్క్యు టీమ్ సిబ్బంది సమన్వయంతో ముందుకెళ్లా లన్నారు. ఇరిగేషన్ అధికారులు ఎప్పటి కప్పుడు ప్రాజెక్టుల్లో నీటిమట్టంపై సమాచారం అంది వ్వా లన్నారు.

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు కడప, బద్వేలు, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవో కార్యాలయం నందు 24 గంటలు పని చేసేలా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌నెంబర్లు

జిల్లా కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూమ్ నెం. 08562 - 246344

కడప రెవెన్యూ డివిజన్ కంట్రోల్ రూమ్ నెం. 08562- 295990

జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ కంట్రోల్ రూమ్ నెం. 9440767485

బద్వేలు రెవెన్యూ డివిజన్ కంట్రోల్ రూమ్ నెం. 9182160052

పులివెందుల రెవెన్యూ డివిజన్ కంట్రోల్ రూమ్ నెం. 9866469303

రాయచోటిలో అంబేద్కర్ విగ్రహాన్ని మాయం చేసిన స్థలంలోనే నిర్మించాలి IVలో

యువ పారిశ్రామిక వేత్త అవార్డుకు ఎంపికైన నరేష్ IVలో

చేల్లో మహేంద్రకు సమాజసేవ పురస్కారం ప్రదానం

కడప కార్పొరేషన్, డిసెంబరు 11, ప్రభాతవార్త:

వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచిన వారిని గుర్తించి వారికి సమాజ సేవ పురస్కారం అవార్డులను ప్రదానం చేశామని మానవ హక్కుల సంఘం జాతీయ ఛైర్మన్ మొరంరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఏపీ రాష్ట్ర వికలాంగుల సేవా సమితి ఫౌండర్, రాష్ట్ర అధ్యక్షులు చేల్లో మహేంద్రకు సమాజసేవా పురస్కారం అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వికలాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు మహేంద్ర మాట్లాడుతూ ప్రపంచ మానవహక్కుల సంఘం జాతీయ ఛైర్మన్ మొరంరెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా జడ్పీఛైర్మన్ ఆనంఅరుణమ్మ, కవి, టైలరింగ్ ఆఫీసర్ గుండాల నాగేంద్రబాబు చేతుల మీదుగా 2022 గాను ఉత్తమ సమాజ సేవ పురస్కారం అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. సహకారాలు అందిస్తున్న గౌరవ అధ్యక్షుడు చింతలరాయుడు, ఎన్.శ్రీనివాసులు, దాతలకు, మీడియా మిత్రులకు అవార్డును అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధిపై టీడీపీ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు

వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్జల్‌ఖాన్

కడప కార్పొరేషన్, డిసెంబరు 11, ప్రభాతవార్త:

జిల్లా అభివృద్ధి గురించి తెదేపా నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అప్జల్‌ఖాన్ అన్నారు. ఆదివారం మారుతీనగర్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్లలో జిల్లాకు చేసిందేమీ లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆ పార్టీ నేతలు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. 14 ఏళ్లు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం ఈ జిల్లాకు ఏమి చేసిందో చెప్పాలని నిలదీశారు. ప్రస్తుతం సీఎం జగన్ సీఎం అయిన తరువాత కడప నగరంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు విస్తరణ పనులు, బుగ్గవంక సుందరీకరణ పనులు, విమానాశ్రయం విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. వైఎస్ కుటుంబాన్ని ఆదరిస్తుందనే ఈ జిల్లాకు టీడీపీ అధినేత చంద్రబాబు పట్టించుకోలేదని, తెదేపా, ఆ పార్టీ నాయకులకు కాలం చెల్లిందని ఎన్ని చేసినా ఆ పార్టీ మనుగడ కష్టమే అన్నారు.

2022 ఉపాధ్యాయుల బదిలీలలో అసంబద్ధాలను సవరించాలి : యుటిఎఫ్

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త

ఉపాధ్యాయ బదిలీలు-2022లో ఇచ్చిన జి.ఓ. నెం 187లో ఉన్న అసంబద్ధాలను సవరించి ఉపాధ్యాయుల బదిలీలను చేపట్టాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ డిమాండ్ చేశారు. ఏ పద్ధతిలో సర్దుబాటు జరిగినా ఉపాధ్యాయులకు పాయింట్స్ కేటాయించాలని, 98రోల్ పైన వున్న ప్రాథమికోన్నత పాఠశాలలో కదిలిస్తున్న ఎస్జీటిలకు, 98రోల్ లోపు వున్న యుపి పాఠశాలలో కదిలిస్తున్న స్కూల్ అసిస్టెంట్స్‌కు ప్రత్యేక పాయింట్స్ కేటాయించాలని ఆయన కోరారు. బదిలీలు సందర్భంగా ఉపాధ్యాయులకు వున్న సౌకర్యాలైన తల సేమియా, జువైనెల్ డయాబెటీస్, గుండెలో రంధ్రం వున్నవారికి ప్రిపరెన్సీ కేటగిరీగా పరిగణించాలని, గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు స్పెషల్ పాయింట్స్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. 92లోపు రోల్ వున్న ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, పిఇటిలకు స్పెషల్ పాయింట్స్ కేటాయించాలని, సబ్జక్ట్ కన్వర్షన్ అయిన వారిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఏ ఖాళీలను బ్లాక్ చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల వాస్తవిక సమస్యల గ్రీవెన్సీలను తప్పక పరిగణలోకి తీసుకోవాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ రూపొందించి బదిలీలు, ప్రమోషన్స్ వెంటనే నిర్వహించాలని ఆయన కోరారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం

రాయచోటి రూరల్, డిసెంబర్ 11ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన స్థానంలో తిరిగి ఏర్పాటు చేయని పక్షంలో రాష్ట్ర ఉద్యమం చేస్తామని బహుజన సమాజ్ వాది పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌతమ్‌కుమార్, కడప ఉమ్మడి జిల్లాసమాతా సైనిక్ దళ్ అధ్యక్షుడు సుబ్బ నరసయ్య పౌర హక్కుల సంఘం, రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అన్నమయ్య ప్రజా సంఘాలు జెఏసి నాల్గొవ రోజు చేస్తున్న నిరాహార దీక్ష శిబిరాన్ని ఆదివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆదివారం జరిగిన నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ప్రజా సంఘాల జెఏసి నాయకులు ఈశ్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ నాల్గొవ రోజు నిరాహార దీక్షలో పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు రెడ్డెయ్య, టీచర్ రవి శంకర్, న్యాయవాది నాగేశ్వర్‌రెడ్డి, సమత, సైనిక్ దల్ రవిశంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు బానస తాతయ్య, సమతా సైనిక్ దళ్ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ము చంగయ్య, ఓబులవారిపల్లి మండలాధ్యక్షుడు మోడీ శ్రీనివాసులు, బిఎస్పీ మైనార్టీ నాయకులు, అఫ్రోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రూ.2 లక్షల ఆస్తి నష్టం

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 11ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పశు వైద్యాకార్యాలయంలో ఆదివారం విద్యుత్ సర్క్యూట్ వల్ల సుమారు రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని సహాయ సంచారకులు చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉదయం కార్యాలయం నుంచి పొగలు రావడంతో స్థానికులు అగ్ని మాపక అధికారులకు సమాచారం ఇవ్వగా వారు తక్షణమే స్పందించి మంటలను అదుపు చేశారు. కార్యాలయంలో కంప్యూటర్, ప్రింటర్స్, బీరువాలు తదితర సామాగ్రి అగ్గి పాలయ్యాయన్నారు.

నాణ్యతలేని మల్చింగ్‌తో సారం కోల్పోతున్న భూమి

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ రంగంలో ముందుకు రావడం వ్యవసాయశాఖ దాని అనుబంధ సంస్థలు రైతులకు పురుగు మందులు, సేంద్రియ వ్యవసాయం, సుస్థిర వ్యవసాయం, సమగ్ర సస్యరక్షణ చర్యల మీద విరివిగా అవగాహన కల్పించడం తక్కువ నాణ్యత కలిగిన పురుగు మందులపై నిషేధం. ప్రభుత్వాలు పంటలకు మద్దతు ధర కల్పించడం, ఆ పంట ఏ మేరకు అవసరమో అంత వరకే పండించేలా నియమ నిబంధనలు తీసుకురావాలి. మట్టిని మొక్కలను ప్రాణం ఉన్న జీవిలాగే పరిగణిస్తే అంతా సస్యశ్యామలం అవుతుంది. పచ్చదనం మనిషికి ప్రాణం పోసే సంజీవని అని గుర్తుపెట్టుకోవాలి.

మృతి చెందిన కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త

కృష్ణాజిల్లా, గుడివాడ తాలుకా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సభ్యుడైన కొలుసు కృష్ణప్రసాద్ విధి నిర్వహణలో వుంటున్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి అక్కడికక్కడే కుప్పకూలి పోవడం చాలా బాధకరమని, అతని ఆకస్మిక మృతితో అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, వారికి కొంతైనా ఆసరా కల్పించాలనే సదుద్దేశ్యంతో ఆంధ్రరాష్ట్ర ఎలక్ట్రికల్ వర్కర్స్ కాంట్రాక్టర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో వారికి 38200 నగదును ఆదివారం అందించారు. కార్యక్రమంలో అధ్యక్షులు లింగమల్లు శ్రీనివాసరావు, వ్యవస్థాపకులు ఖాసిమ్, రామారావు (గుంటూరు), రాజకుమార్ (అగిరిపల్లి), ఎక్కలూరు ఆంజనేయులు (ప్రొద్దుటూరు), రాష్ట్ర కార్యవర్గసభ్యులు భీమడోలు శ్రీనివాసరావు (ఏలూరు), శ్రీనివాస గౌడ్ (అమలాపురం), అమీర్ (తణుకు) గుడివాడ తాలుకా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి.పి నాగేశ్వరరావు, కార్యదర్శి పి.నాగేశ్వరరావు మరియు సభ్యులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో లక్షార్చన మహోత్సవం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త

పట్టణంలోని పెన్నానది తీరాన వున్న శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో లక్షార్చన మహో త్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, గంగా, గౌరీ సమేత అమృతేశ్వర స్వామి, ఉపాలయాలలో వున్న దేవతామూర్తులకు విశేష అలంకరణ, అభిషేకాలు, పూజలు, మహా నివేదనం, మహా మంగళహారతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతి స్వామీజిచే మహా కుంభాభిషేక మహోత్సవం నిర్వహించారు. అనంతరం పీఠాధిపతిచే ప్రసంగం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి దీక్షాధారులైన స్వాములతో వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా లక్షార్చన మహో త్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వల్లంకొండు పద్మనాభయ్య, ధారా సంతోష్, నామా అశోక్, నామా వాసు, టంగుటూరు వినోద్, మనోహర్, కొప్పర్తి శేషయ్య, కళాప్రపూర్ణ, కళాధర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వరదతో కొట్టుకుపోయిన రోడ్లు.. రాకపోకలకు అంతరాయం

పెద్దతిప్పసముద్రం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

పిటిఎం మండలంలోని పలు గ్రామాలలో వరదల నీటి ప్రభావానికి కల్వర్టు రహదారులు కొట్టుకు పోయాయి. దీంతో రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మాండూస్ తుఫాన్ తాకిడికి రెండు రోజులుగా కురిసిన వర్షానికి వాగులు వంకులు నీటితో పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని పెద్దచెరువు. కందుకూరు వ్యాసరాయన చెరువు. రంగసముద్రం చెరువులు గతంలో కురిసిన భారీ వర్షాలకు నీటితో నిండుకుండలా నిండి మొరవలు పోయాయి. అయితే ప్రస్తుతం రెండు రోజులుగా కురిసిన వర్షానికి సంపతికోట. రాపూరివారి పల్లి, రంగసముద్రం గ్రామ పంచాయతీలోని బొంతవారిపల్లి రహదారి కల్వర్టులపై వాగు నీరు అతి వేగంగా పొంగిపొర్లడంతో నీటి తాకిడికి రోడ్లు కొట్టుకు పోయాయి. వాహనాలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి. వెలుగు ఏపీఎం సాంబశివ, స్థానికంగా ఉన్న గ్రామపంచాయతీల సచివాయాల సిబ్బందితో కలిసి ఆదివారం నీటి ప్రభావానికి తెగిన రోడ్లను పరిశీలించారు. సంపతికోట వద్ద కల్వర్టు రహదారిపై వేగంతో నీరు ఉప్పొంగుతుండడంతో రోడ్డు ఒడ్డున ఇరువైపులా కంచె వేసి రాకపోకలు వెళ్లకుండా గ్రీన్ అంబాసిడర్లు ఏర్పాటు చేసి ఆ ప్రదేశాల్లో ఎవర్ని వెళ్లనికుండా కాపు కాస్తు ప్రత్యేకించి. కొంతమంది వ్యక్తులను ఏర్పాటు చేశామని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో గిరిధర్ రెడ్డి తెలిపారు.

ఘనంగా 1997 మెడికల్ కాలేజి పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లి వేడుకలు

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 11ప్రభాతవార్త:

తిరుపతి ఎస్‌వి మెడికల్ కాలేజిలో 1997వ సంవత్సరం మెడికల్ బ్యాచ్ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆ బ్యాంచ్‌లో ఉన్న 100 మంది విద్యార్థులకుగాను 70 మంది విద్యార్థులు ఈ సిల్వర్ జూబ్లి వేడుకలకు హాజరయ్యారు. మెడికల్ కాలేజి నందు చదవిన తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. వారంతా ఎక్కడెక్కడ ఏ వైద్య రంగాలలో ఉన్నారన్న విషయాలు తెలుసుకొని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ళ ప్రాంత డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎస్. కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ 25 సంవత్సరాలు తర్వాత తోటి విద్యార్థులతో కలిసి ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలాంటి వేడుకలను తరచుగా జరుపుకుంటూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్‌ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ వేడుకలను ఆర్గనైజర్స్‌అయినటువంటి డాక్టర్ దీపక్, డాక్టర్ నీలిమ, డాక్టర్ మహిదర్, డాక్టర్ ధీరజ్, డాక్టర్ సరిత, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

జోజయ్యను పరామర్శించిన మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 11ప్రభాతవార్త:

కలసపాడు మండలం చెన్నారెడ్డి గ్రామానికి చెందిన జోజయ్య ఇటీవల అనారోగ్యానికి గురి కావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బద్వేలు మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ జోజయ్యను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

జీతాలు చెల్లించకపోతే ట్రెజరీలను ముట్టడిస్తాం

ఎస్టీయూ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

కడప ఏడురోడ్లు, డిసెంబరు 11, ప్రభాతవార్త:

కేవలం జీతాల మీద ఆధారపడి జీవించే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు 12వ తేదీ వచ్చినా జీతాలు చెల్లించకపోవడం అన్యాయమని ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలు చెల్లించకపోతే ట్రెజరీలను ముట్టడిస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడపలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా శాఖ 76వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి బాగుందని చెబుతున్న ప్రభుత్వం జీతాలు చెల్లించడంలో జరుగుతున్న జాప్యం చూస్తే ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టాలని చేస్తున్నట్లు అర్థమవుతోందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం నిరంతరం సంక్షేమ పథకాలకు బటన్ నొక్కి డబ్బులు జమ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీతభత్యాలు, బకాయిలు అడిగితే ఉద్యోగులు తమకు 2వ ప్రాధాన్యత అని మంత్రి బొత్స పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ రద్దు విషయంలో మన కంటే బడ్జెట్ తక్కువ ఉన్న రాజస్థాన్, ఛత్తీస్‌గడ్, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలు ఓపీఎస్‌ను అమలు చేస్తుంటే అధికారంలోకి వచ్చిన వారంలోపే రద్దు చేస్తామని హామీ ఇచ్చిన మన ప్రభుత్వం మాత్రం కమిటీలు, చర్చలతో కాలయాపన చేస్తుండడం మాట తప్పి మడమ తిప్పడమే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాలగంగిరెడ్డి, దాదాపీర్, ఇలియాస్ బాషా, అన్నమయ్య, జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, సురేష్‌బాబు, సంగమేశ్వరరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, జిల్లా ప్రధాన ఆర్థిక కార్యదర్శులు చెన్నకేశవరెడ్డి, మహబూబ్‌బాషా, జిల్లా నాయకులు విజయభాస్కర్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం..

జమ్మలమడుగు, డిసెంబరు 11, ప్రభాతవార్త:

జమ్మలమడుగు టౌన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసీపీ కార్యాలయం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి పాల్గొని గ్రామంలోని సమస్యలను తెలుసుకుంటారన్నారు. కావునా అధికారులు, ప్రజలు, సచివాలయ ఉద్యోగులు విజయవంతం చేయాలన్నారు.

సింగిల్‌విండో అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం.డిసెంబర్ 11 ప్రభాతవార్త

చిన్నమండెం సింగిల్‌విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి అనారోగ్యంతో బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం సాయంత్రం గోవర్ధన్‌రెడ్డిని వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్‌పిమాజీ వైస్ ఛైర్మన్ దేవనాథరెడ్డిలు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులును అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఆరోగ్యవంతుడవ్వాలని ఆకాంక్షించారు.

పేకాట స్థావరంపై దాడి

సంబేపల్లి.డిసెంబర్ 11 ప్రభాతవార్త

సంబేపల్లి మండల పరిధిలోని గున్నికుంట్ల గ్రామం శివార్లలో ముందస్తు సమాచారం మేరకు పేకాట స్థావరంపై ఆదివారం ఎస్ఐ తన సిబ్బందితో దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి 2500 రూపాయలను స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్ఎండి షరీఫ్ మాట్లాడుతూ జూదం నాటు సారా కోడిపందెం వంటివి మండలంలో ఎక్కడైనా నిర్వహించిన ఆడిన ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవన్నారు.

పూర్వపు విద్యార్థుల ఆత్మీయత మరుపురానిది

-విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శేషగిరి

రామాపురం.డిసెంబర్ 11 ప్రభాతవార్త

పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము అనుబంధము మరుపురానిదని అభినందనీయమని ఆ పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శేషగిరి అన్నారు. మండలంలోని నీలకంఠాపురంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1975-76 సంవత్సరం నాడు అదే పాఠశాలలో పదో తరగతి చదివని పూర్వపు విద్యార్థులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను మంచి మనసుతో పాఠశాలకు ఆదివారం ఆహ్వానించి అందరిని సన్మానించడం గొప్పవిశయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన పాతకాలపు నాటి పాఠశాల అభివృద్ధి ఇతరత్రా అంశాలు నేడు పాఠశాల నేడు జరుగుతున్న అభివృద్ధి విద్యార్థుల అంశాల గురించి తెలుసుకుని ఆయన ఎంతో ఆనందించారు. విశ్రాంత ఉపాధ్యాయులు తెలుగు పండిట్‌లు శివశంకర్, వెంకటరమణ, సైన్స్, గణిత ఉపాధ్యాయులు వెంకటస్వామి పూర్వపు విద్యార్థుల పాఠశాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమం మంచి మనసుతో విద్యార్థులు గురువులను ఆహ్వానించి గౌరవించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఆత్మీయ సమ్మేళనం అనంతరం సర్పంచ్ హయబ్‌ఖాన్‌తోపాటు విశ్రాంత ఉపాధ్యాయులు దుశ్శాలవలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపువిద్యార్థులు, ఉపసర్పంచ్ మహబూబ్‌బాషా, విశ్రాంత తహశీల్దార్ బి.మల్లిఖార్జున, అబ్దుల్ ఖాదర్, బాలాంజనేయులు, సహదేవరెడ్డి, మల్లేశ్వరరావ్, మహబూబ్‌బాషా, మూర్తుజా, ఇర్షాద్, సరస్వతి, ఉమా మహేశ్వరి, తదతరులు పాల్గొన్నారు.

షిర్డీసాయి సన్నిధిలో అన్నప్రసాద వితరణ

ప్రొద్దుటూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు పట్టణం వసంతపేటలో వెలసిన శ్రీ షిరిడి సాయి బాబా మందిరం వారి ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని షిర్డీ సాయి సన్నిధిలో ఆదివారం సుమారు 3వేల మందికి అన్నప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని సుఖ సంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో శ్రీ సాయిబాబా మాల దీక్ష ధరించిన స్వాములు పాల్గొన్నారు.

టిడిపి కుటుంబం లాంటిది : పర్వీన్‌తాజ్

పెద్దతిప్పసముద్రం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి ఎస్ ఎం. పర్వీన్ తాజ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఆదివారం మండల కేంద్రమైన పిటిఎంలో స్థానిక కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల ఏర్పాటుచేసిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ పాల్గొన్నారు. అనంతరం ఆమె సమక్షంలో కేకును కట్ చేసి టిడిపి కార్యకర్తలకు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పర్వీన్ తాజ్ మాట్లాడుతూ టిడిపి పార్టీ ఓ కుటుంబం లాంటిదని అందుకే ఈరోజున తోటి నాయకులు కార్యకర్తలు అభిమానులు అన్న తమ్ముళ్లుగా కలిసి వచ్చి తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గుత్తి కొండ త్యాగరాజు. కోవైడ్ శంకర్. ఆర్ జె వెంకటేష్.సురేంద్ర యాదవ్. నాన్న బాల ప్రసాద్. సిద్ధ భాస్కర్ నాయుడు. గంగిరెడ్డి భాస్కర్ విజయ్‌కుమారి. డేరింగుల నారాయణ. చావడి కిట్టన్న. రవికుమార్.సురేష్.మంజు. ఆంజనేయులు. పట్టా చంద్రమోహన్‌రెడ్డి. ప్రభాకర. భాష తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న వాగులు వంకలు

బి. కొత్తకోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

మండలంలో శనివారం తెల్లవారు జామున బారిగా వర్షం కురిసింది. దాదాపు 12 గంటల సేపు ఏకధాటిగా జడివాన కురిసింది. ఇటీవల కాలంలో జూన్ నెలలో ఒక రోజులో ఇంతటి వర్షపాతం నమోదు కావడం విశేషంగా చెప్పవచ్చు. భారీ వర్షం కారణంగా మండలంలోని వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చిన్న చిన్న కుంటలు నిండి మొరవపోతున్నాయి. పలు ప్రధాన చెరువులకు నీళ్లు చేరు తున్నాయి. బి.కొత్తకోట ఏరు సాగింది.వర్షం కారణంగా మండలంలోని అధ్వాన్న స్థితిలో ఉన్న పలు రోడ్లు బురద గుంటలను తలపించాయి. బి.కొత్తకోట నుంచి కర్ణాటకకు వెళ్లే రోడ్డు దారుణ దుస్థితికి చేరడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. గుమ్మసముద్రం చెరువు నిండి మరవపోతున్నది. మదనపల్లి-బి.కొత్తకోట రహదారిలో రాకపోకలు నిలిపివేశారు. బి.కొత్తకోట- పిటియం రోడ్, బి.కొత్తకోట - బెంగళూరు రోడ్డు చిత్తడి చిత్తడి మారాయి.

కరివేపాకులా కార్యకర్తలు

అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా కార్యకర్తలకు కష్టాలు, నష్టాలే మిగులుతున్నాయి

పార్టీలకు మూలస్థంబాలైన కార్యకర్తలకు నిరాశ, నిస్పృహాలే మిగులుతున్నాయి.

బి. కొత్తకోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

పార్టీ ఏదైనా అధికారంలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా తమను కరివేపాకులా వాడుకుంటున్నారు తప్ప తమకు తగిన ప్రాధాన్యత, ప్రయోజనాలు కల్పించడం లేదని వివిధపార్టీల కార్యకర్తలు నిరాశ, నిస్పృహాలు వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ పార్టీలకు కార్యకర్తలు మూలస్థంబాలాంటివారు. పార్టీని క్షేత్రస్థాయిలో భుజాన వేసుకొని మోసేది కార్యకర్తలే ఎన్నిక ఏదైనా పార్టీలకు మహా బలం కార్యకర్తలే. పార్టీల జండాలు కట్టాలన్న, పార్టీల కార్యక్రమాలు ప్రజలలోకి తీసుకెళ్లాలన్న , ఓటర్లను పోలింగ్ కేంద్రాల వరకు తీసుకొచ్చేది కార్యకర్తలే. కార్యకర్తలు అంకితభావంతో చమటోర్చి కష్టపడుతారు కనుకే పార్టీలు మనుగడ సాగిస్తున్నాయి. అయితే మారిన పరిస్థితులలో కార్యకర్తలను కరివేపాకులా వాడుకొని వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.తమ పార్టీ అధికారంలోకి వస్తే తమకు ప్రయోజనం కలుగుతుందని తమ పనులు చకచకా జరుగుతాయని ఆర్థికంగా కూడా అభివృద్ధి సాధించవచ్చునని ఎంతో ఆశతో కష్టపడే కార్యకర్తలకు అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీల నేతల నుంచి తగిన సహకారం, ప్రాధాన్యత లభ

కనకదాస్ జయంతిని విజయవంతం చేయండి

రాష్ట్ర కురబసంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు

మదనపల్లె, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

కురబల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాస్ 535వ జయంతిని విజయవంతం చేయాలని రాష్ట్ర కురబసంఘం అధ్యక్షులు, షెపర్డ్స్ ఇండియా ఇంటర్‌నేషనల్ అధ్యక్షులు, జాతీయ బిసి సంక్షేమ అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం పట్టణంలోని కురవంకలో ఉన్న రాష్ట్ర కురబ సంఘం కార్యాలయంలో కనకదాస్ జయంతిపై గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాంజపేట పార్లమెంటు పరిదిలో మొదటిసారిగా కురబలకు రాజకీయప్రాధాన్యం ఇచ్చి కురబలకోటగా పేరు పొందిన సర్కార్‌తోపు కెఎన్ఆర్ కన్వక్షన్ హాలు నందు ఈనెల 27న కనకదాస్ జయంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు. కనకదాస్ జయంతికి కర్నాటక, తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాల నుంచి నాయకులు హాజరవుతారన్నారు. కురబలు అందరూ ఐక్యంగా ఉండి కనకదాస్ జయంతిని విజయవంతం చేయాలన్నారు. కురబలు విద్యా, రాజకీయ రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాతోపాటు అనంతపురం, చిత్తూరు, తిరుపతి, కడప జిల్లాలకు చెందిన కురబసంఘం నాయకులు పాల్గొన్నారు.

మదనపల్లెను వదలని మాండూస్ తుఫాన్ వర్షం

నిమ్మనపల్లెలో 74.6 మిల్లిమీటర్లు వర్షపాతం

మదనపల్లె, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

మాండూస్ తుఫాన్ మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో రెండు రోజులుగా పడుతోంది. నిమ్మనపల్లె మండలంలో అత్యధికంగా 74.6మిల్లిమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. శనివారం రాత్రి డివిజన్ పరిధిలో పడిన వర్షపాతం నమోదు వివరాలిలావున్నాయి. మదనపల్లెలో 62.8మిల్లిమీటర్లు కురబలకోట 67.6, బి.కొత్తకోటలో 53.6, పిటిఎంలో 57.0, తంబళ్లపల్లె 70.0, మొలకలచెరువులో 62.4, పెద్దమండ్యంలో 50.8, వాల్మీకిపురంలో 62.4, కలికిరిలో 60.4, రామసముద్రంలో 49.0 మిల్లిమీటర్ల చొప్పున వర్షపాతం నమోదు అయ్యింది. ఆదివారం కూడా వర్షం పడుతుండడంతో ప్రజానీకం ఇబ్బందులకు గురయ్యారు. చలితో కూడిన వర్షం పడడం వల్ల అనేక మంది ఇబ్బందులు పడ్డారు. తుఫాన్ ప్రభావం వల్ల పంట నష్టంతో పాటు రోడ్లు, కాలువులు దెబ్బదిన్నాయి. దెబ్బతిన్న పంటపొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ములకల చెరువు, డిసెంబరు 11, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఆదివారం ములకల చెరువు మండలంలో జరిగింది. 108 సిబ్బంది, స్థానికుల కథనం మేరకు మండలంలోని మలిగివారిపల్లికి చెందిన రామచంద్ర (55) అమరావతి (45) కలిసి ద్విచక్ర వాహనంలో వేపూరి కోటకు బయలుదేరారు. స్కూటరు మార్గమధ్యలోని మద్దినాయునిపల్లి క్రాస్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న మరో బైక్ రామచంద్ర ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో రామచంద్ర, అమరావతితో పాటు ములకల చెరువుకు చెందిన కొండ్రెడ్డి (70) తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.

ఉప్పొంగిన మద్దేరు కాలువ

– తృటిలో తప్పిన ప్రాణాపాయం

తంబళ్లపల్లె, డిసెంబరు 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో మాండోస్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు గుండ్లపల్లి పంచాయతీ శివార్లలోని పెద్దేరు ప్రాజెక్టు వంక ఉప్పొంగింది. ఓ ద్విచక్ర వాహనదారుడు వాగు దాటుతుండగా వాహనంతో సహా సుమారు 10 మీటర్ల దూరం కొట్టుకుపోయాడు. అక్కడ ఉన్న కొంత మంది హుటాహుటిన వాహనంతో సహా ఆ యుకుడిని కాపాడగలిగారు. ఈ పెద్దేరు వాగు గత నాలుగు మాసాలుగా నీటి ప్రవాహంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తంబళ్లపల్లె నుంచి ములకల చెరువు వెళ్లడానికి ఈ వాగు దాటి పోవాల్సిందే. తుపాను కారణంగా వాగు పొంగి ప్రవహించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. విషయం తెలుసుకున్న ఎంపీడీవో ఆనంద్‌కుమార్ హుటాహుటిన వాగు వద్దకు చేరుకొని వాహనదారులను హెచ్చరించారు. వాగుకు ఇరువైపులా నియంత్రణ బోర్డులను ఏర్పాటు చేయడానికి సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. వాగు ఉప్పొంగిన విషయం తెలుసుకొని ఎంపీడీవో హాజరైనా సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది సైతం లేకపోవడం విచారకరం.

ఎమ్మెల్యే పలు కార్యక్రమాలకు హాజరు

పీలేరు, డిసెంబరు 11 ప్రభాతవార్తః

పీలేరు పట్టణంలో ఆదివారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎంఎం ఫంక్షన్ హాలు నందు వైకాపా నాయకుడు మూరే చంద్రశేఖర్ రెడ్డి కుమార్తె చేతన రెడ్డి వివాహ కార్యక్రమంలో వధూవరులను ఆశీర్వధించారు. అదేవిధంగా తితిదే కళ్యాణమండపం నందు వైకాపా నాయకుడు మల్లికార్జునరెడ్డి కుమారుడు భరత్‌రెడ్డి నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎస్వీఎస్ఎస్ కళ్యాణమండపం నందు రొంపిచెర్ల జడ్పీ హైస్కూల్ బాలుర హెచ్ఎం శ్రీరాములు కుమారుడు భోజనపు కళ్యాణ్, భోజనపు ప్రశాంత్‌ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీస్సులు అందించారు. ఈకార్య క్రమంలో ఏపీఎం డీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కడపగిరిధర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ పీఏ ఉదయ్, మాజీ జడ్పీటీసీ జయరామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న జాతీయ రహదారి

ములకల చెరువు, డిసెంబరు 11, ప్రభాతవార్త:

ములకల చెరువులోని చెన్నై – ముంబై జాతీయ రహదారి చెరువులా మారింది. శనివారం కురిసిన వర్షానికి వర్షపు నీరంతా రోడ్డుపై చేరింది. దీంతో స్థానిక పాత బంగ్లా వద్ద జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడి ఉండడంతో వర్షపు నీరు నిల్వ చేరింది. దీంతో ఆ ప్రాంతం నీటి కొలనుగా మారి వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పక్కన పాదాచారులు నడుచుకుంటూ వెళ్లాలంటే వాహనాలు వెళ్లే సమయంలో బురద నీరు ఎగురుతుందేమోనని భయాందోళన చెందుతున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చి వేయాలని వాహనదారులు కోరుతున్నారు. అదే విధంగా స్థానిక జడ్పీ హైస్కూల్ మైదానంలో నీటితో నిండింది. నీటిని తొలగించాలని కోరుతున్నారు.

ఉధృతంగా ప్రవహించిన పెద్దేరు

ములకల చెరువు, డిసెంబరు 11, ప్రభాతవార్త:

మండలంలోని పెద్దేరు ఏరు ఉధృతంగా ప్రవహిస్తోంది శుక్రవారం రాత్రి నుంచి శనివారం రాత్రి వరకు కురిసిన భారీ వర్షానికి పెద్దేరు ఏరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ములకల చెరువు నుంచి తంబళ్లపల్లెకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దపాలెం సమీపంలోని పెద్దేరు కూడా నీటితో ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వర్షానికి మండలంలోని చిన్న చిన్న చెరువులు, కుంటలు చెక్‌డ్యాంలు నిండాయి.

ఐఎన్‌టియుసి రాష్ట్ర సంయుక్తంగా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన యర్రపురెడ్డి శ్రీనివాసులురెడ్డి

రాయచోటి.డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఐఎన్‌టియుసి అనుబంద సంస్థయైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజారోగ్యవైద్య ఉద్యోగుల సంఘం ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సర్వజన మహాసభలో రాష్ట్ర సంయుక్తంగా కార్యదర్శిగా యర్రపురెడ్డి శ్రీనివాసులురెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఆయన ఫోన్ ద్వారా మాట్లాడుతూ పత్రిక విలేకర్లకు తెలిపారు. 29వ సర్వజన మహాసభ సమావేశానికి ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బోందుగల వెంకటేశ్వరరెడ్డి, ఏపిజిఇఎ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ తదితరులు ప్రముఖులు హాజరయినట్లు తెలిపారు. ఈ సభ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సత్వరం పరిష్కారం చేయని పక్షంలో సంక్రాంతి పండుగ తర్వాత ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తీర్మానం చేసినట్లు తెలిపారు. ఆయన ఏకగ్రీవం ఎన్నికపట్ల ముప్పాల సుధాకర్‌రాజు, మూడె శ్రీనివాసులు నాయక్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఆటోమొబైల్స్ వైపు అమ్మాయిల మొగ్గు

పోటీ ప్రపంచంలో ఎంతటి కష్టమైన సవాళ్లను స్వీకరించడానికైనా నేటి తరం అమ్మాయిలు వెనుకాడడం లేదు. తాము ఎంచుకునే కోర్సులే కాదు చేసే కొలువులలోనూ భిన్నత్వం ఉండేలా మొగ్గుచూపుతున్నారు. విద్యార్థినులు తమకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అయితేనే బాగుండును అని భావించడం లేదు. మంచి భవిష్యత్తు ఏ రంగంలో ఉందో అటువైపు దృష్టి సారిస్తున్నారు.ట్రిపుల్ ఈ, మెకానికల్ ఇంజనీరింగ్ వైపు వెళ్లి ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో దూసుకెళ్తున్నారు. ఇదివరకు అమ్మాయిలు తక్కువగా ఉండే కోర్ కోర్సుల్లో చేరి అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. ఆటోమొబైల్ రంగంలో పురుషులకే ఎక్కువ ప్రాధాన్యం అన్నది ఒకప్పటి మాట అంటున్నారు మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థినులు. మంచి ర్యాంకుతో ఐటీ కోర్సుల్లో సీట్లు వచ్చినా మెకానికల్ వైపు మళ్లుతున్నవారున్నారు. ఐటీ రంగంలో ఉద్యోగ అవకాశాలు కొంతవరకు తగ్గడం కూడా ఒక కారణం. మెకానికల్, సివిల్, కెమికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ కోర్సులలో దూసుకుపోతున్నారు.

జగన్ అరాచకపాలనకు చరమగీతం పాడుదాం రండి

సంబేపల్లి.డిసెంబర్ 11 ప్రభాతవార్త

జగన్ అరాచకపాలనకు చరమ గీతం పాడుదాం రండి అంటూ సంబేపల్లి మండల టీడిపి అధ్యక్షులు చిన్నరెడ్డెయ్య యాదవ్ అన్నారు. ఆదివారం రాయచోటి నియోజవకర్గం ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాలమేరకు సంబేపల్లి ండలం గురిగింజకుంట గ్రామం హరిజనవాడలో మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అరాచకపాలన అవలంబిస్తున్నటువంటి వైఖరి ప్రజలకు వివరిస్తూ ఈ రోజు రాష్ట్రం మొత్తం రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. నిత్యావసరసరుకులు ధరలు అధికంగా పెరిగాయన్నారు. మన రాష్ట్రానికి ఈ కర్మ పోవాలంటే మన రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకుడు శెట్టిపల్లి కొండారెడ్డి, మండల ఆర్గనైజర్ సెక్రటరీ శేఖర్‌నాయుడు, కార్యకర్తలు గంగాధర్ వెంకటరమణ, దొడ్డిమ నోహర్, వరదయ్య, గంగయ్య, రవిశంకర్, కదిరయ్య, సుబ్రమణ్యం, శ్రీనివాసులు, ఆంజనేయులు, పెద్ద ఎత్తున టీడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురికి గాయాలు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు గాయపడిన సంఘటన ఆదివారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మదనపల్లె రూరల్ మండలం కొత్తవారిపల్లెకు చెందిన భరత్‌కుమార్(37) రాజన్న(62), ఉత్తన్న(48) లు ఆటోలో మదనపల్లెకు విచ్చేశారు. పనులు ముగించుకొని అనంతరం తిరిగి స్వగ్రామానికి వెలుతుండగా ఐదవ మైలు సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తపడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. అలాగే మొలకలచెరువు మండలం రెడ్డివారిపల్లెకుచెందిన కొండ్రెడ్డి(72) మొలకలచెరువుకు ద్విచక్రవాహనంలో వెలుతుండగా, ఎదురగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో కొండ్రెడ్డితో పాటు మలిగివారిపల్లెకు చెందిన రామచంద్ర(60), అమరావతి (45)లు గాయపడ్డారు. గాయపడిన వీరిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

ముందస్తు క్రిస్మస్ సంబరాలు

వాల్మీకిపురం, డిసెంబరు 11 ప్రభాతవార్తః

ముందస్తు క్రిస్మస్ సంబరాలను పట్టణంలోని శ్రీచౌడేశ్వరిదేవి వద్దాశ్రమంలో సీఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు ప్రభుచరణ్ నిర్వహించారు. ఈసందర్భంగా వద్దులతో కలిసి కేకు కటేచేసి అందరికి పంచిపెట్టారు. ఈసందర్భంగా ప్రభుచరణ్ మాట్లాడుతూ క్రిస్మస్ నెలలో పత్రి క్రైస్తవుడు సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని కోరారు. క్రిస్మస్ నెలలో తాము మరెన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

మేకపోతుకు పాలు వస్తున్నాయి

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 11, ప్రభాతవార్త:

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారు చెప్పినట్లు వింతలు కళ్ల ముందు జరుగుతున్నాయి. ఆడ జంతువులకు పాలు రావడం సామాన్యంగా జరిగేది.. మగ మేకపోతుకు పాలు రావడం వింత.. విశేషం.. ఎక్కడ జరిగిందంటే లక్కిరెడ్డిపల్లె మండలం రెడ్డివారిపల్లె హరిజనవాడలో సూరయ్య అనే రైతు కొన్ని మేకలు మేపుతున్నాడు. ఆదివారం మేకలను మేపునకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చాడు. అందులో ఒక మేకపోతుకు పాలు కారడం ఆ రైతు చూసి ఆశ్చర్యపోయాడు. దీంతో చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకొని ఆ వింతను వీక్షించారు. మేకపోతుకు పాలు కారడం చూసి ఆ రైతు చెంబు పట్టుకొని పాలు పితికాడు. తెల్లటి పాలు కళ్ల ముందు కనిపించి అందరిని ఆశ్చర్య పరిచింది. ఈ వింత చూడడానికి చుట్టుపక్కల గ్రామాల వారు మేకపోతుకు పాలు కారడం చూసి ఆశ్చర్యపోయారు. ఈ వింత చూడడానికి చుట్టుపక్కల జనాలు తండోపతండాలుగా తరలి వచ్చి వీక్షించారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

సంబేపల్లి.డిసెంబర్ 11 ప్రభాతవార్త

సంబేపల్లి మండల పరిధిలోని నారాయణరెడ్డిగారిపల్లి సమీపంలో చిత్తూరు కడప జాతీయ రహదారిలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలమేరకు ఆదివారం సంబేపల్లి ఎస్సై ఎస్ఎండి షరీఫ్ తన సిబ్బందితో ముమ్మరంగా వాహనాలు తనిఖీ నిర్వహించారు. పలు వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రికార్డులు సరిగాలేని వాహనాలుకు హెల్మెట్ ధరించని వారికి, సీట్‌బెల్ట్ ధరించని వారికి సుమారు 20 వాహనాలకు జరిమానాలు విధించామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ టూ వీలర్ వాహనదారులు ఖచ్చితంగా ప్రయాణం చేసేటప్పుడు హెలె ్మట్ తప్పక ధరించాలని రికార్డులను తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. ఫోర్‌వీలర్ వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్‌బెల్ట్ తప్పక ధరించాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటస్తే ప్రమాదాలు జరగవన్నారు. ఈ వాహన తనిఖీల్లో కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డి, శివ, మల్లి, శివగంగిరెడ్డి, పాల్గొన్నారు.

ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం

రామసముద్రం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

రామసముద్రం పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 12న వేలం నిర్వహించనున్నట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. అన్నమయ్యజిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సిఐ శివాంజనేయులు సమక్షంలో ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాటిలో నాలుగు చక్రాల వాహనం 1, మూడు చక్రాల వాహనం 1, మోటారుసైకిల్ వాహనాలు 6 కలవన్నారు. సోమవారం ఉదయం 10గంటలకు స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో పాల్గొని వాహనాలు దక్కించుకునే వారు వేలంపాటలో పాడిన వాహనాలకు జిఎస్‌టి వర్తిస్తుందని తెలిపారు.

కన్నుల పండుగగా శ్రీసీతారాముల కళ్యాణం

వాల్మీకిపురం, డిసెంబరు 11 ప్రభాతవార్తః

స్థానిక శ్రీపట్టాభిరామాలయంలో ఆదివారం శ్రీరాముడి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీసీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని సు ప్రభాతసేవతో మేలుకొలిపి సేవా కార్యక్రమాలు ప్రారంభమైయ్యాయి. అనంతరం స్వామివారికి అర్చన, అభిషేకం, తోమాలసేవ తదితర కార్యక్రమాల అనంతరం విశేషాలంకరణలో ముస్తాబైన ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలోని ఆస్థాన మండపంలో సాంప్రదాయ బద్దంగా తీసుకెళ్లి ఆసీనులను చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీసీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. చివరగా హోమం పూర్ణాహుతి కార్యక్రమాలతో కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, ఆలయ సిబ్బంది,. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరవమారు మొరవపోయి జలకళ

తంబళ్లపల్లె, డిసెంబరు 11, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం జుంజురపెంట పంచాయతీ సమీపంలోని పెద్దేరు ప్రాజెక్టు మాండూస్ తుఫాన్ భారీ వర్షాల కారణంగా ఆరవమారు మొరవపోయి జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు మరో మారు పొంగి పొర్లటంతో వర్షంలోనూ జనాలు చూడడానికి భారీగా తరలి వెళ్లారు. ప్రాజెక్టుతో పాటు మండలంలోని నీటి కుంటలు, వాగులు, చెక్ డ్యాంలు మొరవపోతున్నాయి.

నేరాల గుట్టు విప్పే ఫోరెన్సిక్

రోజూ పత్రికలు, టివిల్లో వార్తలెన్నో మనం చూస్తున్నాం. ఎన్నో ట్విస్టులు.. మరెన్నో సందేహాలు.. వీటన్నింటికి సమాధానమే ఫోరెన్సిక్ సైన్స్. ప్రపంచవ్యాప్తంగా నేరాలు, ఆర్థిక మోసాలు ఎక్కువయ్యాయి. మన దేశంలోను వీటి సంఖ్య తక్కువేమీ కాదు. అయితే చాలా సందర్భాల్లో పోలీసు విచారణలో లైంగిక దాడి, హత్యకు కారకులు దొరకడం లేదు. ఎన్నో కేసులు మిస్టరీగానే మిగిలి పోతున్నాయి. అసలు నేరగాళ్లను గుర్తించడానికి ప్రత్యేక నైపుణ్యాలున్న వ్యక్తులపై ఆధారపడడం తప్పని సరవ్వతోంది. ఆధారాలు అన్వేషించి, అసలు దోషుల గుట్టు విప్పడానికి ఆవిర్భవించిందే ఫోరెన్సిక్ సైన్స్. ఫోరెన్సిక్ సైన్స్ అంటే కేవలం హంతకులను గుర్తించే శాస్త్రమే కాదు. మోసగాళ్లను పట్టించే దివ్యాస్త్రం కూడా. అగ్నిప్రమాదాలు, ఫోర్జరీ సంతకాలు, మార్ఫింగ్, సైబర్ నేరాలు.. ప్రతిదీ ఫోరెన్సిక్‌తో ముడిపడి ఉన్నదే. ఈ రంగంలో కెరియర్ అవకాశాలు విస్తురిస్తున్నాయి. ఇందుకు డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ స్థాయిలో్ల పలు కోర్సులు ఆవిర్భవించాయి. కేవలం ఈ తహా కోర్సులు అందించడానికి ప్రత్యేకం ఒక విశ్వవిద్యాలయ ఏర్పడింది. ఫోరెన్సిక్ సైన్స్‌పై ఆసక్తి ఉన్నవాళ్లు డిగ్రీ నుంచే ఈ కోర్సును చదువవచ్చు. సైన్స్ గ్రూప్‌తో ఇంటర్ చదివిన విద్యార్థులు బిఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులో ప్రవేశం పొందవచ్చు. సైన్స్ సబ్జెక్టులో డిగ్రీ పూర్తి చేసినవారు ఎమ్మెస్సీ ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులో చేరడానికి అర్హులు. పీజీ అనంతరం పీహెచ్‌డీ కోర్సులు ఉన్నాయి. అలాగే పలు సంస్థలు సర్టిఫికెట్, డిప్లొమా కోర్సులను అందిస్తున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు అందుబాటులో ఉన్న ఆధారాలను సేకరించడం, లభ్యమైన సమాచారాన్ని విశ్లేషించి అసలు దోషి ఎవరో నిర్ధారించడం ఫోరెన్సిక్ నిపుణుల కర్తవ్యం. కొన్నిసార్లు ఎలాంటి ఆధారాలూ లభించవ్వ. తర్కాన్ని ఉపయోగించి, పలు కోణాల్లో ఆలోచించి దోషిని గుర్తించడం పెద్ద సవాల్‌గా మారుతుంది. ఫోరెన్సిక్ సైన్స్‌లో అంతర్గతంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మెడిసిన్, సైకాలజీ, స్టాటిస్టిక్స్.. ఇలా పలు సబ్జెక్టులు ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఫోరెన్సిక్ సైన్స్‌లో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అందుకు తగినట్లుగానే మనదేశం సన్నద్ధ మవ్వతోంది. కేవలం ఈ రంగంలో అధ్యయనం కోసమే గుజరాత్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటయింది. మనదేశంలో ఫోరెన్సిక్ సైన్స్ కోర్సులకు ఈ విశ్వ విద్యాలయాన్ని ముఖ్యమైన సంస్థగా చెప్పుకోవచ్చు. ఆడియో టేపుల్లో గొంతును విశ్లేషించడానికి ఫోరెన్సిక్ స్పీచ్ సైన్స్ ఉపయోగపడుతుంది. స్పెక్ట్రోగ్రామ్స్‌పై వాయిస్ శాంపిల్స్ ఉపయోగించి సులువ్వగానే ఆ గొంతు ఎవరిదో నిర్ధారిస్తారు. ఈ విభాగంలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ – మైసూర్ సంస్థ ఫోరెన్సిక్ స్పీచ్ సైన్సెస్, ఫోరెన్సిక్ అకౌంటింగ్ కోర్సులు అందిస్తోంది. ఫోరెన్సిక్ అకౌంటింగ్ ద్వారా ఆర్థిక నేరగాళ్లను గుర్తించడం సాధ్యమవ్వతుంది. పాత్యాంశాల ద్వారా ఈ విభాగానికి సంబంధించిన సాంకేతిక నైపుణ్యాలను తెలుసుకోవచ్చు. అయితే వాస్తవ పరిస్థితిని నిశితంగా గమనించినప్పుడే ఏవైనా ఆధారాలు లభిస్తాయి. ఉన్న సమాచారాన్ని భిన్న కోణాల్లో విశ్లేషించడం, తర్కం, ఆప్టిట్యూడ్‌లతో మరింతగా రాణించవచ్చు. అకడమిక్ పరిజ్ఞానంతో పాటు సైన్స్‌కు చెందిన విభాగాల్లో అవగాహన ఉన్నవాళ్లు మరింత సమర్థంగా రాణించడం సులువవ్వతుంది. సునిశిత పరిశీలన, విశ్లేషణ సామర్థ్యం ఈ రెండూ ఎంతో ముఖ్యం. కొన్నిసార్లు ఇతర విభాగాలకు చెందిన నిపుణులతో కలిస పనిచేయాల్సి వస్తుంది.

అప్పుడప్పుడు అవ్వట్‌డోర్ పని కూడా తప్పదు. సైన్స్ అంటే ఆసక్తి, గణితంలో ప్రావీణ్యం, సమాచారాన్ని విశ్లేషించగలగడం, లోతుగా ఆలోచించడం, వాస్తవానికి దగ్గరగా ఊహించడం, తర్కం, సునిశిత పరిశీలన ఉన్నవాళ్లు ఈ కోర్సులో రాణించడానికి అవకాశాలు ఉన్నాయి.

అభ్యర్థి చదువ్వకున్న కోర్సును బట్టి ఫోరెన్సిక్ పాథాలజిస్ట్, క్రైమ్ ల్యాబొరేటరీ అనలిస్ట్, ఫోరెన్సిక్ ఇంజినీర్, ఫోరెన్సిక్ ఆర్కిటెక్ట్స్, ఫోరెన్సిక్ వెటర్నీరీ సర్జన్, వైల్డ్ లైఫ్ ఫోరెన్సిక్ స్పెషలిస్ట్, ఫోరెన్సిక్ సైకియాట్రిస్ట్, ఫోరెన్సిక్ టాక్సికాలజిస్ట్, ఫోరెన్సిక్ అడోంటాలజిస్ట్, ఫోరెన్సిక్ సెరోలజిస్ట్.. తదితర హోదాల్లో ఫోరెన్సిక్ నిపుణులు బాధ్యతలు నిర్వర్తిస్తారు. ప్రభుత్వ ప్రైవేటు ఏజెన్సీలు, ఆసుపత్రులు, ల్యాబొరేటరీల్లో ఉద్యోగాలు లభిస్తాయి.

ఎంచుకున్న స్పెషలైజేషన్‌పై అవకాశాలు ఆధారపడి ఉంటాయి. కొన్ని కార్పొరేట్ సంస్థలు ఫోరెన్సిక్ నిపుణులను డాక్యుమెంట్ రైటర్లుగా నియమించుకుంటున్నాయి. యాంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్, మాస్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్, కన్స్యూమర్ ప్రొటెక్షన్ అండ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ వంటి విభాగాల్లో అవకాశాలు లభిస్తాయి. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), ఇంటెలిజెన్స్ బ్యూరో, పోలీస్ శాఖల్లో ఫోరెన్సిక్ ఉద్యోగాలు ఉంటాయి.

రాయచోటిలో అంబేద్కర్ విగ్రహాన్ని మాయం చేసిన స్థలంలోనే నిర్మించాలి

ఓబులవారిపల్లె, డిసెంబరు 11, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మాయం చేసిన రాయచోటి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని అదే స్థానంలో విగ్రహాన్ని పున: ప్రతిష్టించాలని దళిత సంఘం నాయకులు అధికారులను కోరారు. రాయచోటిలోని అన్ని ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా 4వ రోజు దీక్షలు చేపట్టారు. ఉమ్మడి జిల్లాల సమతా సైనిక్‌దల్ అధ్యక్షులు చౌడవరం సుబ్బనరసయ్య, బొంగు చెంగలయ్య, ఓబులవారిపల్లె సమతా సైనికల్ దళ్ అధ్యక్షులు మోడి శ్రీనివాసులు, పలువరు సమతా సైనిక్‌దళ్ నాయకులు పాల్గొని నిరసన తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి భద్రత లేనప్పుడు ఆయన రాసిన రాజ్యాంగానికి ఏమాత్రం ప్రభుత్వ అధికారులు, పాలకులు విలువ ఇస్తున్నారో చెప్పకనే తెలుస్తోందని వారు విమర్శించారు. ఆయన రాసిన రాజ్యాంగం రిజర్వేషన్ ప్రకారం గెలుపొందిన ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు నోరుమెదపకుండా అన్యాయాలను ప్రశ్నించకుండా ఉండడం ఏమిటని వారు నిలదీశారు. భారతదేశాన్ని ఏకదాటిపై రాజ్యాంగం ద్వారా నడిపించిన అంబేద్కర్ విగ్రమాలకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు చిత్తశుద్ధితో అంబేద్కర్ విగ్రహాన్ని యథాస్థానంలో నిర్మించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలు, సమతా సైనిక్‌దళ్ ఆధ్వర్యంలో ఆందోలనలు చేపట్టి రిలే నిరాహారదీక్షలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో అన్ని మండలాల సమతా సైనిక్‌దళ్ నాయకులు లింగం నారాయణ, శ్రీనివాస్, వెంకట్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

– ఎవరూ ఆందోళన చెందవద్దంటున్న కమిషన్ ఛైర్మన్

ఓబులవారిపల్లె, డిసెంబరు 11, ప్రభాతవార్త:

రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారు మోడి విక్టర్ ప్రసాద్ ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు ప్రమాదానికి గురి కావడంతో అందులోని కమిషన్ ఛైర్మన్‌కు ప్రమాదం తృటిలో తప్పింది. కారులోని వారికి ఎటువంటి గాయాలు కాకుండా బయట పడడంతో ఆయన అభిమానులు, దళిత నాయకులు, పలువురు ఊపిరి పీల్చుకున్నారు. ఏదిఏమైనా ఈ ప్రమాద సంఘటన గురించి దళిత నాయకులు, ప్రజలు ఆందోళన చెందవద్దని తనకు ఎటువంటి గాయాలు కాలేదని ఆయన తెలిపారు.

వృద్ధురాలిపై సర్పంచ్ భర్త దాడి : ఎస్ఐ

నందలూరు, డిసెంబరు 11 ప్రభాతవార్త

నందలూరు మండలం చింతకాయలపల్లెకు చెందిన కడప లక్ష్మమ్మ అనే వృద్ధురాలు అదే గ్రామానికి చెందిన చుక్కా యానాది, అతని సోదరుడు శ్రీనివాసులుపై ఫిర్యాదు చేయడం జరిగింది. లక్ష్మమ్మ మనవడు చుక్కా శ్రీనివాసులు భార్య పేరుమీద ఫైనాన్స్‌లో మోటారు సైకిల్ తీసుకోగా డబ్బులు కట్టలేదని ఫైనాన్స్‌వారు మోటారుసైకిల్ తీసుకెళ్లిపోయారని, దీనికి చుక్కా యానాది అతని అన్న శ్రీనివాసులు మోటారుసైకిల్ ఫైనాన్స్‌వారికి ఇచ్చారని, ఆ విషయం అడగడానికి వెళ్లగా ఆమెను కొట్టి తిట్టి అవమానించారని కడప లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు నందలూరు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు.

యువ పారిశ్రామికవేత్త అవార్డుకు ఎంపికైన నరేష్

చిట్వేలి, డిసెంబరు 11 ప్రభాతవార్త

చిట్వేలికి చెందిన మాదినేని నరేష్‌బాబు, డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం మెమోరియల్ ఎక్సలెన్సీ అవార్డు 2022ను అందుకున్నట్లు తాను తెలిపారు. ఆదివారం తిరుపతిలో సాయి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగిందని, విద్య, రియల్ ఎస్టేట్, సినిమా వంటి రంగాల్లో ప్రతిభ కనబరచినందుకు తనకు ఈ అవార్డు దక్కిందన్నారు. రిటైర్డ్ డిఆర్‌డిఒ డైరెక్టర్, నాసా సైంటిస్ట్ డాక్టర్ ఎస్.వత్సల్, శ్రీ పద్మావతి మహిళా యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.మమత, ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ డాక్టర్ జి.అప్పారావు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఛైర్మన్, రష్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తదితరుల చేతులమీదుగా తాను ఈ అవార్డును అందుకున్నారన్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో టిసిఎస్ లాంటి కంపెనీలే ఉండడం మనం గమనిస్తున్నాం దీన్ని అధిగమించే అబ్దుల్‌కలాం 2020 నిజం చేయాలంటే చిన్నప్పటి నుంచి పిల్లలకు ఇన్వెస్ట్మెంట్, రిస్కు రివార్డు లాంటి విషయాల పట్ల అవగాహన కల్పించడం వల్ల ప్రపంచస్థాయి కంపెనీలు మనదేశంలో ఏర్పాటు చేయబడి భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా తయారవుతుందన్నారు.

మానవతా ఆధ్వర్యంలో భోజనం పంపిణీ

చిట్వేలి, డిసెంబరు 11 ప్రభాతవార్త

చిట్వేలి మండలం బట్టువారిపల్లె గ్రామ నివాసి స్థానిక స్టేషన్ పరిధిలో హోంగార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న మాచిరాజు మోహన్‌రాజు తన కుమారుడు వెంకట సూర్యతేజ పుట్టినరోజు సందర్భంగా మానవతా చిట్వేలిశాఖ ఆధ్వర్యంలో యాచకులకు, పారిశుధ్య కార్మికులకు, అనాథలకు ఆహార పొట్లాలు పంచిపెట్టారు.కార్యక్రమంలో మానవత బాధ్యులు సురేంద్రరెడ్డి, మునిరావు, సాయిరాం, సాయి వినయ్, ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బదిలీల జీవోలో మార్పులు చేయాలి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 11, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ బదిలీలకు మార్గదర్శకాలు సూచిస్తూ పాఠశాలలు విద్యాశాఖ విడుదల చేసిన జీవో నెంబరు 187లో కొన్ని మార్పులు చేయాలని ఏపీ ఉపాధ్యాయ సంఘం ఆపస్ కోరింది. ఈ మేరకు కడప జిల్లా శాఖ అధ్యక్షులు పోగుల వెంకట రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నయ్యలు పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. ఒక పాఠశాలలో ఒక క్యాడర్‌లో పని చేస్తూ ప్రమోషన్ పొంది మరలా అదే పాఠశాలలో ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులకు స్టేషన్ సీనియారిటీగా పాఠశాలలో మొదటి క్యాడర్‌లో చేరిన తేదీ నుంచి లెక్కించాలి. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు కూడా బదిలీ కౌన్సెలింగ్‌లో 5 పాయింట్లు కేటాయించాలి. పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు చేసినందున 3 సంవత్సరాల లోపు పదవీ విరమణ పొందు ఉపాధ్యాయులకు బదిలీల నుంచి మినహాయింపు ఇవ్వాలి. రేషనలైజేషన్ గురయ్యే ప్రతి ఉపాధ్యాయునికి ఐదు పాయింట్లు అదనంగా ఇవ్వాలి. ఎట్టి పరిస్థితుల్లో ఖాళీలు బ్లాక్ చేయకుండా అన్ని ఖాళీలు చూపించాలి. అన్ని రకాల వికలాంగుల పిల్లలు కలిగిన ఉపాధ్యాయులను ప్రిఫరెన్షియల్ క్యాటగిరిలో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అన్నం పరబ్రహ్మస్వరూపం

బద్వేల్ అర్బన్, డిసెంబరు 11, ప్రభాతవార్త:

బద్వేలు పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో ఉండే అనాథ వృద్ధులకు ఆదివారం ఎన్నారై చెప్పలి ఖాదర్ బాషా సతీమణి జహ్రాబి కుమారుడు యాసిన్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉండే అనాథ వృద్ధులకు రుచికరమైన భోజనం పండ్లు తినుబండారాలను అందజేశారు అనంతరం చెప్పలి ఖాదర్ భాషా వాలీబాల్ కోచ్ పీరయ్య లు మాట్లాడుతూ అనేక కారణాలతో ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులకు చేయూతనియడం ఎంతో అభినందనీయమన్నారు ప్రతి ఒక్కరు దయా హృదయంతో ముందుకు వచ్చి అనాథ వృద్ధులకు చేయూతనివ్వడం వలన వారికి అనాథ అనే భావన కోల్పోయి వారు కూడా మనతోపాటు సమానంగా ఉంటారు అని అనంతరం వృద్ధుల బాగోగులు గురించి వారు అడిగి తెలుసుకోవడం జరిగింది రాబోవు రోజుల్లో కూడా వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు తెలియజేశారు. పలువురు వృద్ధులు చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు పిడతల రవికుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం

పెద్దతిప్పసముద్రం, డిసెంబరు 11, ప్రభాతవార్త:

పిటిఎం మండలంలోని తుమ్మరకుంట గ్రామం ఎస్సీ కాలనిలో కాపురం ఉంటున్న రమేష్ భార్య పి. శశికళ (26) కు ప్రసవం నొప్పులు ఎక్కువ కావడంతో తమ కుటుంబ సభ్యులు బి.కొత్తకోట 108 వాహనానికి సమాచారాన్ని అందించారు. స్పందించిన 108 సిబ్బంది శైలజ. ఎం రాజు. .ఆశ.వెంకటరమణమ్మ ఆదివారం ఉదయం గర్భిణీని బి. కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా పోతుపేట గ్రామం వద్ద మార్గమధ్యంలోనే నొప్పులు అధికమయ్యాయి -ఈఎంటి సుఖప్రసం కృషి చేశారు శశికళ ఆడబిడ్డకు నాల్గవ కాన్పుగా జన్మనిచ్చింది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు.

ఫసల్ బీమా కింద అరటి పంటను చేర్చి రైతులను ఆదుకోవాలి

బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఎన్.రమేష్‌నాయుడు

రాజంపేట అర్బన్, డిసెంబరు 11 ప్రభాతవార్త

ప్రతియేటా ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టపోతున్న అరటి రైతులను ఆదుకొనేందుకు అరటి పంటను ఫసల్ బీమా కింద చేర్చాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం మాండూస్ తుఫాను తాకిడికి దెబ్బతిన్న అరటి తోటలను హస్తవరంలో పరిశీలించారు. రైతులను పంటనష్టం గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో జగన్ సర్కార్ విఫలమైందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను ఆదుకొంటామని పాదయాత్ర సమయంలో చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని విస్మరించారని ధ్వజమెత్తారు. గ్రామం యూనిట్‌గా తీసుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అరకొర పంట నష్టపరిహారంతో రైతులకు ఒరిగేదేమి లేదన్నారు. రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి సాయిలోకేష్ మాట్లాడుతూ తుఫాను తాకిడికి దెబ్బతిన్న రైతులను ఉదారంగా ఆదుకోవాలని కోరారు. అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ పంట నష్టపరిహారం త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులు మరొక పంట సాగు చేసుకొనేందుకు అవకాశం లేకుండా పోతుందన్నారు.కార్యక్రమంలో నేతలు కుమార్‌రాజు, వెంకటసుబ్బరాజు,రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా శనిశెట్టి నవీన్

రాజంపేట అర్బన్, డిసెంబరు 11 ప్రభాతవార్త

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా రాజంపేటకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్ శనిశెట్టి నవీన్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దక్షిణ విభాగ అధ్యక్షులుగా జట్టా సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శిగా పదుచూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలులో జరిగిన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా నవీన్‌కుమార్ ప్రమాణస్వీకారం చేశారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల విజయ్‌కుమార్, కోశాధికారిగా పొన్నూరు నిరంజన్‌బాబులు కూడ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ టి.జి.వెంకటేశ్వర్లు, అధ్యక్షులు టంగుటూరు రామక్రిష్ణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నట్లు నవీన్ తెలిపారు.

భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఓబులవారిపల్లె, డిసెంబరు 11, ప్రభాతవార్త:

గత 3 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గంలోని ప్రజలు లోతట్టు ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించి ఇళ్లలో నుంచి బయటకు వెళ్లరాదని తహసీల్దారు పీర్‌ముస్నీ తెలిపారు. ఎమ్మెల్యే కొరముట్ల ఆదేశాల మేరకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏదైనా వరద ముప్పు ఉంటే సంబంధిత అధికారులకు తెలిపితే తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ వర్షాలకు వాగులు, వంకలు, చెరువుల వద్దకు ప్రజలు వెల్లరాదని ఆదేశించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గుడిపాడు విద్యార్థులు

దువ్వూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుడిపాడు శంకరాచార్య హైస్కూలు విద్యార్తులు చెకుముకి పోటీలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కమలాపురంలో జరిగిన చెకుముకి జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో శంకరాచార్య హైస్కూలు విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమనస్థానం సాధించారు. 35 మండలాల నుంచి వచ్చిన విద్యార్థుల్లో గుడిపాడుకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిఎపారు. వరికూటి శ్రీకాంత్‌రెడ్డి, గోపిరెడ్డి గురునందిని, కమటం జ్యోష్నలు ఎంపికయ్యారన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు వీరిని పంపుతున్నట్లు తెలిపారు. వీరికి డీఈవో దేవరాజు, జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్‌రెడ్డిలు మెమెంటోలు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దువ్వూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఏకోపల్లె వద్ద కడప – కర్నూలు జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మురళీకి గాయాలయ్యాయి. మురళీ ఏకోపల్లె సమీపంలో ఉన్న నర్సరీ వద్ద పని చేస్తుండేవాడు. శనివారం రాత్రి దువ్వూరులోని తన ఇంటికి వస్తుండగా కర్నూలు నుంచి కడపకు పోవు కారు అతి వేగంగా ఢీకొంది. దీంతో మురళీకి గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు

నలుగురు జూదరులు అరెస్ట్

మండలంలోని కానగూడూరులో ఆదివారం జూదమాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు. రాబడిన సమాచారం మేరకు దాడులు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 11, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీంద్రరాజు, ఛైర్మన్ సామల నరసింహారెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలకు ఆదరణ కరువు

రాయచోటి.డిసెంబర్ 11 ప్రభాతవార్త

క్రీడలకు ఆదరణ తగ్గుతోంది గతంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు మంచి క్రీడా ప్రాంగణాలు ఉండేవి ప్రతి పాఠశాలకు ఓ డ్రిల్ మాస్టర్ ఉండేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయింది. ఇక ప్రవేట్ పాఠశాలల పరిస్థితి క్రీడల విషయంలో మరింత దారుణంగా ఉంది. తల్లిదండ్రుల ఆలోచన సరళిని ఒడిసి పట్టుకుంటున్న ప్రవేట్ యాజమాన్యాలు ర్యాంక్‌ల పెక్కీలు చూపుతూ ఆశలు రేకెత్తిస్తున్నాయి. కానీ క్రీడల పట్ల ఆసక్తిని పెంచలేకపోతున్నాయి. క్రీడల అవసరాన్ని గుర్తిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించాలని లక్ష్యంతో ప్రభుత్వం అడుగులేస్తుంది. విద్యార్థులు ర్యాంక్‌ల వలయంలో పడి క్రీడలపై ఆసక్తి చూపడం లేదని పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ క్రీడాభివృద్ధికి వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడా సామాగ్రికి నిధులు లేకపోవడంతో క్రీడలు కుంటుపడుతున్నాయని పలువురు సీనియర్ క్రీడాకారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో క్రీడా మైదానాలు ఉన్న అవి క్రీడాకారులకు ఉపయోగకరంగా లేవని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో క్రీడాకారులు అభివృద్ధికి ఎన్నో పథకాలు ఉన్నా ప్రభుత్వం క్రీడా సామాగ్రి సమకూర్చడానికి నిధులు కొరత ఏర్పడింది. చాలా పాఠశాలల్లో క్రీడా మైదానాలు కంపచెట్లు, పిచ్చి మొక్కలతో పెరిగిపోయి ఉన్నాయి. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఫలితాల్లో మార్కులు ర్యాంక్‌లపైన ఉన్న శ్రద్ధ క్రీడలపై లేకపోవడం దారుణమని క్రీడా మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అవసరమైన వసతులు కల్పించాలని నిధులు కొరత లేకుండా మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

రామసముద్రం, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

రామసముద్రం నుండి కర్నాటకాలోని ములబాగల్‌కు వెళ్ళే రోడ్డు మార్గంలో వమ్మసంద్రం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో రామసముద్రం మండలం కుదురచీమనపల్లె పంచాయితీ యంబాడి గ్రామానికి చెందిన హరినాథ్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. మృతుడు బెంగుళూరులో ఉద్యోగం చేసేవాడు. శనివారం సొంత గ్రామానికి వచ్చి సొంత పనులు ముగించుకొని ఆదివారం ద్విచక్రవాహనంలో తిరుగు ప్రయాణం చేస్తుండగా మార్గమధ్యంలోని వమ్మసంద్రం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇతని మృతి పట్ల కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో గిరిజన యువకుడు మృతి

రైల్వేకోడూరు, డిసెంబరు 11 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని సోప్ ఫ్యాక్టరి సమీపంలో రేణిగుంట ఏర్పేడుకు చెందిన ఒక యువకుడు తమ బంధువులకు ఆరోగ్యం బాగాలేదని పరామర్శించేందుకు వచ్చి అనంతరం తిరుగు ప్రయాణంలో అతివేగంగా ఆగి ఉన్న కారును ఢీకొనడంతో అక్కడికక్కడే సుబ్రమణ్యం(23) అనే గిరిజన యువకుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కేసు నమోదు చేసి శవపరీక్ష నిమిత్తం రాజంపేటకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మిట్స్ విద్యార్థులకు బెస్టు అవార్డుల ప్రధానం

ఉత్తమ బెస్టు అవార్డులు అందుకొంటున్న విద్యార్థులు

కురబలకోట, డిసెంబర్ 11 ప్రభాతవార్త :

మిట్స్ విద్యార్థులకు రాష్ట్ర స్తాయి అవార్డులు పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఐఎస్‌టిఈనేటి స్టేట్‌వారు 2020-21కి రాష్ట్రస్థాయి బెస్టు విద్యార్థుల అవార్డు ప్రధానోత్సావాన్ని శ్రీకాకుళం జిల్లా టెక్కిలిలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో అందుకొన్నారని ఆయన తెలిపారు. అకడమిక్ పరిధోదనలు ప్రతిభ కనపరచినందుకు సిఎస్‌ఈకి చెందిన వెంకట సాయికుమార్‌రెడ్డి, మెకానికల్‌కుచెందిన ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, త్రిబుల్‌ఈకి చెందిన బంకసాయిరెడ్డిలు ఈ అవార్డులను ఐఎస్‌టిఈ జాతీయ అధ్యక్షులు ప్రతాప్‌సింగ్ సాహెబ్ దేశాయ్, ఏపి కౌన్సిల్‌ఆఫ్ హయ్యర్ ఎడికేషన్ ఛైర్మెన్ ప్రొఫెసర్ హేమ చంద్రారెడ్డి, జేఎన్‌టియు ఉపకులపతి డాక్టర్ రంగా జనార్థన్‌ల చేతుల మీదుగా విద్యార్థులు అవార్డులను అందుకొన్నారు. ప్రతిభ కనపరచిన ఈ విద్యార్తులను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఎడ్యుక్యూటర్ డైరెక్టర్ కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

రుద్రాభిషేకంలో పాల్గొన్న మాజీ టీటీడి పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి.డిసెంబర్ 11

ప్రభాతవార్త

రాయచోటి పట్టణం బ్రాహ్మణ వీధిలో గల శ్రీ సత్యసాయి సేవా సమితి కమిటి వారు వైవి అమర్‌నాథ, కె.సూర్యప్రకాష్, వై.ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ టీటీడి పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు విచ్చేసి రుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి అభిషేకం చేశారు.

పులికుంటలో ఇదేమి ఖర్మ కార్యక్రమం

గాలివీడు.డిసెంబర్ 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పులికుంట, బోరెడ్డిగారిపల్లి పంచాయతీలో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రాయచోటి టీడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశానుమేరకు సర్పంచ్ పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో రెండు గ్రామ పంచాయతీలలో ఇదేమి ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. వారు ప్రధానంగా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలును ప్రజలలోకి తీసుకెళ్లారు. కరెంటు చార్జీలు, వంట సరుకులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలను ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. గత టీడిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలిపారు.కార్యక్రమంలో గ్రామ టీడిపి అధ్యక్షులు వెంక టరామిరెడ్డి, బూత్ కమిటి కన్వినర్ టోపివలి,రామానుజన్‌రెడ్డి, అన్వర్‌బాష పాల్గొన్నారు.

పంటలు నష్టపోకుండా రసాయనాలు పిచికారి చేయండి

పులివెందుల, డిసెంబరు 11, ప్రభాతవార్త :

మాండౌస్ తుపాను కారణంగా కురిసిన వర్షాల వలన సాగులో ఉన్న పంటలు నష్టపోకుండా రసాయన మందులు పిచికారి చేయాలని పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్రారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చామంతి పంటలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మచ్చ తెగులు నివారణకు క్లోరోథిలోనిల్ లీటరు నీటికి రెండు గ్రాములు లేదా ప్రాపికోనజోల్ లీటరు నీటికి 1మి.లీ. నీటిని కలుపుకుని పిచికారి చేయాలని తెలిపారు. ధనియాల పంటలో తెగులు నివారణకు కార్బండిజం లీటరు నీటికి ఒక గ్రాము కలిపి పిచికారి చేయాలన్నారు. అరటిలో అధిక తేమ వలన సిగటోకా తెగులు నివారణ కోసం గెల వేయని చెట్లకు ప్రాపికోనజోల్ లీటరు నీటికి 1మి.లీ చొప్పున పిచికారి చేయాలన్నారు. గెలవేసిన చెట్లకు క్లోరోథలోనిల్, డైఫెనకొనజోల్ లీటరు నీటికి 1.5మి.లీ కలిపి పిచికారి చేయాలని చెప్పారు. చీనీలో గజ్జితెగులు నివారణ కోసం కాపర్ హైడ్రాక్సైడ్ లీటరు నీటికి 1మి.లీ. కలిపి పిచికారి చేయాలని తెలిపారు.

జగన్ పాలనలో ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం

– శ్రీలంక దుస్థితిని మించిపోయింది

వేంపల్లె, డిసెంబరు 11, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపాలనలో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, దివాళ అంచున ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆదివారం ఒక ప్రకట